# ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం

- నియోజకవర్గ కేంద్రాల్లోని స్ట్రాంగ్‌రూంలకు చేరిన ఈవీఎంలు
- అందుబాటులో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, 140 శాతం వీవీప్యాట్లు
- 600 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేసేందుకు ప్రణాళికలు
- 272 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు
- ఎన్నికల నిర్వహణకు 5600 మంది సిబ్బందిని గుర్తించిన జిల్లా యంత్రాంగం.. వచ్చేవారం శిక్షణ..



వికారాబాద్, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రాజకీయ పార్టీలు డబ్బు, మద్యం తరలించకుండా ఎక్కడిక్కడ కట్టడి చేసేందుకు జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నది. రూ.50 వేలకు మించి తరలించితే సంబంధిత నగదుకు ఆధారాలు, రసీదులు లేకుంటే ఎన్నికల నియామవళి ప్రకారం అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సీజ్ చేసిన నగదుకు సరైన ఆధారాలు సమర్పించితే సంబంధిత డబ్బును తిరిగి బాధితులకు అప్పగించేందుకు ప్రత్యేకంగా జిల్లా గ్రీవెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు ఇప్పటికే ఓటరు తుది జాబితాను విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారులు కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికోసం ఈనెలాఖరు వరకు గడువిచ్చారు. ఈవీఎంల పనితీరుపై ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధుల ఎదుట పరిశీలన ప్రక్రియను నిర్వహించడంతోపాటు ఈవీఎంల పనితీరుపై జిల్లా అంతటా ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్లడం, పోలింగ్ పూర్తైన అనంతరం తిరిగి స్ట్రాంగ్‌రూంలకు తీసుకెళ్లే వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

### నియోజకవర్గాలకు చేరిన ఈవీఎంలు..

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబంధించి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలను తరలించారు. వాటిని భద్రపర్చేందుకు ప్రత్యేకంగా స్ట్రాంగ్‌రూంలను ఏర్పాటు చేసి ప్రత్యేక బలగాలతో భద్రతను కట్టుదిట్టం చేశారు. జిల్లాలో 1,133 పోలింగ్ కేంద్రాలుండగా 125 శాతం మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 140 శాతం మేర వీవీ ప్యాట్లు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి. పోలింగ్ రోజున ఈవీఎంలు ఏమైనా మొరాయిస్తే వెంటనే సమకూర్చేలా ఆయా పోలింగ్ కేంద్రాలకు అదనంగా ఈవీఎంలను పంపించనున్నారు. అదేవిధంగా జిల్లాలోని 600 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించడంతోపాటు 200 పోలింగ్ కేంద్రాల్లో మైక్రోఅబ్జర్వర్లతో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. 272 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన జిల్లా ఎన్నికల అధికారులు, నవంబర్ మొదటి వారంలో మరోసారి జిల్లా ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీసు అధికారి సమావేశ మై సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే నామినేషన్లను ఆన్‌లైన్‌లోనూ చేసుకునేందుకు ఎన్నికల సంఘం వీలు కల్పించింది. అయితే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అనంతరం తప్పనిసరిగా సంబంధిత నామినేషన్ కాపీలను ప్రతిపాదించే వ్యక్తిగాని, ఎన్నికల ఏజెంట్‌గాని సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుంది. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను 15 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. పోలింగ్ పూర్తైన అనంతరం ఆయా నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను పరిగి ఏఎంసీకి తరలించి నాలుగు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలలో భద్రపర్చనున్నారు. మరోవైపు

### పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం



త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 50 శాతానికిపైగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, మరో 200 పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందికి వచ్చే వారంలో శిక్షణ ఇప్పిస్తాం. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. 18 ఏండ్లు నిండిన వారుంటే ఈనెలాఖరులోగా కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలి.

**-నారాయణరెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్**

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 5,600 మంది సిబ్బంది అవసరమని గుర్తించిన జిల్లా ఎన్నికల అధికారులు వారికి వచ్చే వారంలో శిక్షణనిచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీవో, ఇద్దరు ఏపీవోలు, మరో ఇద్దరు ఓపీవోలను నియమించారు.

### ఇప్పటివరకు రూ.1.02 కోట్ల నగదు సీజ్..


జిల్లాలో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడంతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఆయా నియోజకవర్గాల్లోని ప్రధాన కూడళ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల్లో భాగం గా రూ.1.02 కోట్ల నగదును సీజ్ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో సీజ్ చేసిన నగదులో సరైన ఆధారాలు చూపించిన రూ.60 లక్షలను సంబంధించి జిల్లా ఎన్నికల అధికారులు తిరిగి బాధితులకు అందజేశారు. మరోవైపు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహనాలకు త్వరలో జీపీఎస్‌లను కూడా అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**నియోజకవర్గ కేంద్రాలకు చేరిన ఈవీఎంల వివరాలు**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | బ్యాలెట్ యూనిట్లు | కంట్రోల్ యూనిట్లు | వీవీప్యాట్స్ |
|---|---|---|---|---|
| పరిగి | 305 | 381 | 381 | 427 |
| వికారాబాద్ | 284 | 355 | 355 | 397 |
| తాండూరు | 269 | 336 | 336 | 376 |
| కొడంగల్ | 275 | 343 | 343 | 385 |
| మొత్తం | 1133 | 1415 | 1415 | 1585 |

**ఎన్నికల సిబ్బంది వివరాలు**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | పీవో | ఏపీవో | ఓపీవో |
|---|---|---|---|---|
| పరిగి | 305 | 305 | 305 | 915 |
| వికారాబాద్ | 284 | 284 | 284 | 852 |
| తాండూరు | 269 | 269 | 269 | 807 |
| కొడంగల్ | 275 | 275 | 275 | 825 |
| మొత్తం | 1133 | 1133 | 1133 | 3399 |



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

# ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు

- ఆరు గ్యారంటీలన్నీ బూటకమే, కాంగ్రెస్ వచ్చేది లేదు..ఇచ్చేది లేదు
- ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలను ఆపాలని కాంగ్రెస్ నాయకుల కుతంత్రాలు
- సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- షాబాద్‌లో జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 2 వేల బైకులతో భారీ ర్యాలీ, ప్రజా ఆశీర్వాద సభ
- హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

### సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి



సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. ఆయనకు దీటుగా కాంగ్రెస్ పార్టీలో ఎవరూ లేరు. ఆ పార్టీ మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రారంభించినా మహిళల పేరుతోనే ఆరంభిస్తున్నది. రాష్ట్రాన్ని దేశానికి దీటుగా నిలిపిన నాయకుడు మన ముఖ్యమంత్రి. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న షాబాద్ మండలాన్ని పట్నం కుటుంబం ఊహించని రీతిలో ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తున్నది. నియోజకవర్గాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కాలె యాదయ్యను ఈ ఎన్నికల్లోనూ ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ మెజార్టీతో గెలిపించాలి. **-తీగల అనితారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్**

షాబాద్, అక్టోబర్ 26: తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని.. ఆరు గ్యారంటీలన్నీ బూటకమేనని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గను లు, భూగర్భవనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నాగరగూడ నుంచి షాబాద్ వరకు స్థానిక జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 2వేల బైకులతో నిర్వహించిన భారీ బైకు ర్యాలీలో మంత్రితోపాటు జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రజాఆశీర్వాద సభలో మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని.. వాళ్లు చెబుతున్న ఆరు గ్యారంటీలన్నీ బూటకమేనని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. ఇచ్చేది లేదన్న విషయాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. కానీ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలతోపాటు.. మ్యానిఫెస్టోలో పెట్టని పలు అంశాలను కూడా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతుబంధు నిధులను నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు ఈసీకి లేఖ రాయడం సరికాదన్నారు. ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలను ఆపేయాలని వారు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాతే సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో షాబాద్ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. దేశ, విదేశాలకు చెందిన పలు కంపెనీలు, సం స్థలు ఇక్కడ ఏర్పాటు కావడంతో ప్రపంచం చూపు షాబాద్ వైపు మళ్లిందన్నారు. అంతేకాకుండా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తు న్నా యన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందు కు సాగుతున్నదన్నారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నదన్నారు. అంతేకాకుండా గ్రామాల పరిధిలోని వాగులపై వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నట్లు మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేవన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలేదని ఆ రాష్ట్రానికి చెందిన రైతులు కొడంగల్‌కు వచ్చి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. మేమూ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని.. మీరు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే చీకటి రోజులు తప్పవని హెచ్చరిస్తున్నారని పేర్కొన్నా రు. సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందున్నదని.. అందువల్ల రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు, ప్రజలకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ లక్ష్మీరాజేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు నర్సింగ్‌రావు, చల్లా శ్రీరాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శేరిగూడెం వెంకటయ్య, నక్క శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి, కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణాగౌడ్, జంగయ్య, రమేశ్‌యాదవ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాములు, మల్లేశ్, పాండురంగారెడ్డి, దర్శన్, పెంటయ్య, చంద్రశేఖర్, ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, సంజీవరెడ్డి, గోపాల్, ఇబ్రహీం, ఇమ్రాన్, ముఖరంఖాన్, సుదర్శన్, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, మునీర్, సందీప్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహులు, శ్రీను, రాంచందర్, రాంచంద్రారెడ్డి, బల్వంత్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అవిలాశ్‌గౌడ్, దయాకర్ చారి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రదీప్, ఇనాయత్, కృష్ణ, దేవేందర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.


### గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెడుతున్నది



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నది. గత పదేండ్ల కాలంలో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరుగని అభివృద్ధి తెలంగాణలో జరిగింది. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు. ఎన్నికల్లో 20 గంటల పాటు విద్యుత్తును సరఫరా చేస్తామని కర్ణాటకలో అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఐదు గంటల పాటు కూడా సరిగ్గా సరఫరా చేయకపోవడంతో ఆ రాష్ట్ర రైతులు కొడంగల్‌కు వచ్చి ఆందోళన చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో మన రైతులందరూ సంతోషంగా ఉన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణలో సంపదను పెంచి అన్ని వర్గాల ప్రజలకు పంచుతున్నారు. దేశ, విదేశాల కంపెనీల ఏర్పాటుతో షాబాద్ మండలం ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది. ప్రపంచంలోనే అతి పెద్దదైనా కిటెక్స్ కంపెనీ సీతారాంపూర్‌లో ఏర్పాటైతే మహిళలకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయి. ప్రతి రాష్ట్రానికీ అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది. మనం అమలు చేస్తున్న పథకాలను కాపీ కొట్టి ఆరు గ్యారంటీలని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతున్నది. ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేసే మన నాయకుడు సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా నిలపాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది. అదేవిధంగా కాలె యాదయ్యను కూడా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

**-డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ**

### ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు



ప్రజలు కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మితే రాష్ట్రం అన్ని రంగాల్లో మళ్లీ వెనక్కి పోతుంది. తెలంగాణ ప్రభుత్వం పేదలు, రైతుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ది. 2014 ముందు తెలంగాణ ఏలా ఉండే.. ఇప్పుడు ఏలా ఉందో ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో అభివృద్ధికి కృషి చేసే వారికి.. ప్రజల మధ్య ఉండే వారిని ఎన్నుకోవాలి. గత పదేండ్లుగా ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశా. షాబాద్ మండలంలోని చందనవెల్లి, హైతాబాద్, సీతారాంపూర్ తదితర గ్రామాల్లో పలు కంపెనీల ను తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నా. ఇటీవలె సీతారాంపూర్‌లో కిటెక్స్ కంపెనీ తమ శాఖ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది.. ఆ పనులు పూర్తైే సుమారు 30వేల వరకు మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవ చేసేందుకు సీఎం కేసీఆర్ తనకు మూడోసారి అవకాశం ఇచ్చారు. అందువల్ల తనను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి. **-కాలె యాదయ్య, చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి**

### ఇంటింటికీ ప్రభుత్వ పథకాలను వివరించాలి



సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా తీసుకెళ్లాలి. సుమారు 2వేల బైకుల ర్యాలీతో ప్రచారాన్ని ప్రారంభించడం సంతోషకరం. త్వరలో మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహిస్తాం. రానున్న ఎన్నికల్లో కాలె యాదయ్య భారీ మెజార్టీతో మూడోసారి కూడా గెలువడం ఖాయం.

**-పట్నం అవినాశ్‌రెడ్డి, జడ్పీటీసీ షాబాద్**



గడపగడపకూ గులాబీ సేన విస్తృత ప్రచారం

# చేరికల జోరు.. ప్రచార హోరు..



షాద్‌నగర్‌రూరల్: శేరిగూడ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

- భారీ మెజార్టే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- పల్లెలు, పట్టణాలను చుట్టేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించాలని విన్నపం
- అభ్యర్థులకు నీరాజనం పలుకుతున్న జనం
- షాబాద్‌లో మంత్రి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ

రంగారెడ్డి, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారంలో దూకుడుగా ముందుకెళ్తున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు నెల రోజుల ముందు నుంచే బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నారు. మరోవైపు గులాబీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులకు జనం నీరాజనం పలుకుతున్నారు. షాబాద్‌లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయ్యింది.

### ప్రగతిని వివరిస్తూ ముందుకు..

ఓ వైపు బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూనే.. మరోవైపు బీఆర్‌ఎస్ అభ్యర్థులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు రెట్టించిన ఉత్సాహంతో కదం తొక్కుతున్నారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. గురువారం చేవెళ్ల బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా షాబాద్‌లో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయ్యింది. 2,000 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించగా జనం సైతం పెద్ద ఎత్తున తరలివచ్చారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి తెలంగాణకు ముందు ఉన్న పరిస్థితు లు, తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటు వేయాలని కోరారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చేవెళ్ల మండలంలో ప్రచారాన్ని నిర్వహించి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కల్వకుర్తి అభ్యర్థి జైపాల్‌యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అంతర్గత సమావేశాలు నిర్వహించి బీఆర్‌ఎస్ విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఏ ఊరిలో చూసినా చేరికల జోరు కనిపిస్తున్నది. దీంతో క్షేత్రస్థాయిలో పరిస్థితి బీఆర్‌ఎస్ పార్టీకి ఏకపక్షంగా మారుతున్నది.

### మ్యానిఫెస్టోను స్వాగతిస్తున్న సబ్బండ వర్ణాలు..

సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ఎన్నికల ప్రచారంలో కీలకమవుతున్నది. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు మ్యానిఫెస్టోను ఆదరించి పార్టీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నారు. అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.3వేల చొప్పున భృతి, పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలను నిర్మించనున్నట్లు సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనను ఆయా వర్గాలు స్వాగతిస్తున్నాయి. అన్నివర్గాల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ఎమ్మెల్యే అభ్యర్థులు, గులాబీ సేన జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నది.